# ప్రజా సేవకై...ప్రథమ పౌరుడి బరిలో...!

- తండ్రి బాటలో.. తనయుడు.. నిరుపేదల ఆప్తుడు
- గతసారి ఊరించిన గెలుపు... ఈసారి లాంఛనమే...?
- పలు పదవులకు అవకాశాలు వచ్చినా తిరస్కరణ
- సామాన్య ప్రజలే తన బలగం అంటున్న బర్ల మధు

**కోటగిరి,దీక్ష ప్రభ:** గత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం తనను ఊరించింది.చివరి క్షణం వరకు తనదే గులుపని ప్రచారం జరిగింది. ఇంతలో కొద్ది ఓట్ల తేడాతో ఆయన ఓటమి పాలయ్యాడని అధికారులు చెప్పటంతో అందరూ నిశ్చేష్టులయ్యారు. తండ్రి బాటలో నడుస్తూ నిత్యం ప్రజలకు అందుల బాటలో ఉంటూ తనకున్న ఛరిష్మాతో విదేశాల నుండి వచ్చిన ఆరు నెలల్లోనే యువకులు,మధ్య వయస్కులు,వృద్ధులు అని తేడా లేకుండా అందరి ఆదరాభిమానాలు సొంతం అందరిచేసుకొని అధికార పార్టీ మద్దతిచ్చిన అభ్యర్థికి గట్టి పోటీ ఇచ్చి గత ఎన్నికల్లో కొద్ది ఓట్ల తేడాతో ఓటమి చవిచూశాడు.ఓటమితో కుంగి పోకుండా..పరాజయానికి నిరాశ చెందకుండా ఈ సారి ఓడినా..వచ్చే సారి గెలుస్తాను అనే ధీమాతో...ఓడిన మరుసటి రోజునుండే ప్రజా క్షేత్రంలో అడుగు పెట్టాడు. ప్రతి రోజూ గ్రామంలోని ప్రతి గల్లీ తిరుగుతూ..సామాన్య ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని సమస్యలను వెంటనే పరిష్కరించేలా అధికారులతో మాట్లాడి సామాన్యులకు అండగా నిలిచాడు.తానూ అధికార బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నప్పటికీ పార్టీ అండ లేకపోవటంతో గతసారి ఓటమి పాలైన ఆయన గత ఆరేళ్లుగా బర్లమధు యువసేన,అభయహస్తం ఫౌండేషన్ పేరుతో గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు,నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల మద్దతుతో మరోసారి కోటగిరి సర్పంచ్ బరిలో నిలుస్తున్నారు. ఆయనే..కోటగిరి మాజీ సర్పంచ్, పోచారం శ్రీనివాస రెడ్డికి అత్యంత ఆప్తుడు బర్ల గంగారాం తనయుడు బర్ల మధుకర్. ఒకసారి సర్పంచ్ గా ఓటమిపాలైన తర్వాత ఏడేళ్లు నిరీక్షించి నిత్యం ప్రజల్లో ఉంటూ పేదల సంక్షేమం కొరకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి, ఏఎంసీ చైర్మన్,ఎంపీపీ, ఎంపీటీసీ, సొసైటీ చైర్మన్ వంటి ఎన్నో పదవులు అధిరోహించేందుకు అవకాశాలు వచ్చినా వాటిని సున్నితంగా తిరస్కరించి సర్పంచ్ బరిలో ఉన్న బర్ల మధు గెలుపు ఈసారి లాంఛనమే అని ప్రజలు చెబుతున్నారు. డిసెంబర్ 11న గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో గ్రామాల్లో ఎన్నికల హడావుడి మొదలైంది. ముందుగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి ఆ తర్వాత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పిన ప్రభుత్వ పెద్దలు అనుకోని రీతిలో ముందు గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమై ఎట్టకేలకు గ్రామపం చాయతీ ఎన్నికలకు శంఖారావం పూరించడంతో గ్రామాల్లో రిజర్వేషన్లు, అభ్యర్థుల గెలుపుపై జోరుగా చర్చలు జరుగుతున్నాయి.పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో గురువారం నుండి ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ లో కొందరు ప్రముఖులు నామినేషన్లు దాఖలు చేశారు . ఏళ్ల తరబడి పేదలకు సేవలు చేస్తూ తమదే గెలుపని ధీమా వ్యక్తం చేస్తున్నారు.డిసెంబర్ 11న ఎవరి భవితవ్యం ఏంటో తేలిపోనుంది.



### యూత్ లో ఫుల్ క్రేజ్...

విదేశాల్లో ఉంటూ గతసారి ఎన్నికలకు ముందు గ్రామానికి వచ్చిన బర్ల మధు ఆరు నెలల వ్యవధిలోనే యూత్ లో ఫుల్ క్రేజ్ సాధించి సర్పంచ్ అభ్యర్థిగా గట్టి పోటీ ఇచ్చారు. 50 లోపు మెజారిటీతో ఓడిపోయినా కుంగిపోకుండా బర్ల మధు యువసేన పేరుతో నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ యువ నాయకుడిగా యువకుల గుండెల్లో తనదైన ముద్ర వేశాడు. గత ఎన్నికల్లో ఓటమి అనంతరం ఏనాడు విశ్రమించకుండా బర్ల మధు యువసేన ఆధ్వర్యంలో అవసరం, ఆపద, శుభకార్యాలు,విద్య,ఆస్పత్రులలో వైద్య సేవలు అందించడం, పేద ప్రజల కోసం ఉచిత హెల్త్ క్యాంపులు నిర్వహించటం, ఉచితంగా మందులు అందించటం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి యువకుల్లో ప్రత్యేకమైన క్రేజ్ ని సంపాదించుకున్న నాయకుడిగా బర్ల మధు ఎదిగాడు. గతసారి ఊరించిన గెలుపు ఈసారి లాంఛనమే అని స్థానిక యువకులు చెబుతున్నారంటే ఆయనకు యువకుల్లో ఉన్న క్రేజ్ ఎలాంటిదో చెప్పనక్కర్లేదు. బర్ల మధు తండ్రి సైతం సర్పంచ్ గా కోటగిరి ప్రజలకు ఎన్నో సేవలు చేసి గొప్ప పేరు తెచ్చుకున్న నాయకుడిగా ఎదగడంతో బర్ల మధు సైతం తండ్రి బాటలో నడుస్తూ ప్రజాసేవ చేసేందుకు ప్రథమ పౌరుడి బరిలో నిలుస్తున్నారు. ఇతర నాయకులందరూ హంగులు ఆర్భాటాలు చేస్తుంటే బర్ల మధు మాత్రం సామాన్య ప్రజలే తన బలగం అంటూ నిరుపేద కుటుంబాల అభివృద్దే తన లక్ష్యం అంటూ ముందుకు సాగుతున్నారు. కోటగిరి గ్రామంలోని నలుమూలలా ఎవరిని అడిగినా ఈసారి తమ మద్దతు బర్ల మధుకే ఉంటుందని చెబుతున్నట్లు తెలుస్తుంది. సామాన్య ప్రజలు, బడుగు బలహీన వర్గాల ప్రజల మద్దతుతో ఈసారి బర్ల మధు విజయం లాంఛనమేనని ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రజల మద్దతు ఎవరికి ఉంటుందో కోటగిరి సర్పంచ్ గా ఎవరు గెలుస్తారో తెలియాలంటే డిసెంబర్ 11 వరకు వేచి చూడాల్సిందే.



## నూతన ఆలయ నిర్మాణానికి భూమిపూజ

**నర్సింహులపేట,దీక్ష ప్రభ:** నర్సింహులపేట మండలం పకీరతండా గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ సీతారామ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి బుధవారం గ్రామస్తులు భూమి పూజ చేశారు. సుమారు రూ.15 లక్షల విలువ గల భూమిని తండాకు చెందిన భూక్య రమేష్ మంజుల దంపతులు విరాళంగా ఇచ్చారు. వివిధ పార్టీల ముఖ్య నాయకులు, ప్రముఖుల సమక్షంలో వేద పండితులు ప్రణయ్ శర్మ, వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో శాస్త్రోకంగా ఆలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయాల నిర్మాణంతోనే ఆధ్యాత్మిక,భక్తిభావం పెరుగుతుందన్నారు. దైవచింతన మనిషిని సన్మార్గంలో నడిపిస్తుందన్నారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు,మాజీ ప్రజాప్రతినిధులు గూగులోతు రవి నాయక్,భూక్య శంకర్, కిషన్,రెడ్డి, రాంబాబు ,లాలు, బద్రు, సురేష్,ఉదయ్,రవి, నగేష్,వీరన్న, మాన్య, నరేష్,బాలాజీ,చందులాల్, సుమన్,రమేష్ గ్రామస్థులు పాల్గొన్నారు.



## ఉపన్యాస పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

- జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**నర్సింహులపేట,దీక్ష ప్రభ:** మండల కేంద్రంలోని స్థానిక జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో తెలంగాణ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఈఎల్.టి.ఏ) ఆధ్వర్యంలో మండల స్థాయి ఆంగ్ల ఉపన్యాస పోటీలను గురువారం నిర్వహించారు. సీనియర్, జూనియర్ విభాగంలో మండలంలోని జడ్పిహెచ్ఎస్ పెద్దనాగారం పాఠశాలకు చెందిన విద్యార్థులు బి. శ్రావణి (9వ తరగతి), పి.నీతిక (7వ తరగతి) విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి ప్రతిభ కనబరిచారు. విద్యార్థులకు ఎంఈఓ రామ్మోహన్ రావు ప్రశంస పత్రాలు అందజేసి, జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లాస్థాయిలో ఇదే ఉత్సాహంతో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులను పాఠశాల హెచ్ఎం జానకి సుమన, గైడ్ ఉపాధ్యాయులు లచ్చు నాయక్ విద్యార్థులను అభినందించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## కుట్టు మిషన్ ట్రైనింగ్ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందజేత



**కోటగిరి,దీక్ష ప్రభ:** నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రంలోని విశ్రాంత ఉపాధ్యాయులు రమేష్ చొరవతో హోప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో 60 మంది యువతులకు 45 రోజులపాటుగా ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ఇవ్వగా ఈ శిక్షణ పూర్తికావటంతో గురువారం సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోటగిరి మండల రెవెన్యూ అధికారి కాంబ్లె గంగాధర్ పాల్గొని శిక్షణ పొందిన యువతులకు సర్టిఫికెట్లను అందజేశారు.ముందుగా యువతులు, మహిళలు 45 రోజులు శిక్షణ పొంది రకరకాల డిజైన్లతో తయారుచేసిన చీర, జాకెట్లు, లంగా వోని, చుడీదార్,గౌన్ లు, గాగ్రా లాంటి వస్త్రాలను పరిశీలించి శిక్షకురాలైన స్వాతికతో పాటు శిక్షణ పొందిన యువతులకు అభినందించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. కోటగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మొక్కల ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి రిటైర్డ్ అయిన విశ్రాంత ఉపాధ్యాయులు రమేష్ మహిళలు యువతులు వాళ్ల కాళ్లపై వాళ్లు నిలబడాలనే ఉద్దేశంతో రిటర్మెంట్ అయిన నుంచి ఎంతోమంది యువతులకు మహిళలకు ఉచిత కుట్టు మిషన్ తో పాటు మగ్గం వర్క్, బ్యూటీ పార్లర్ లాంటి ఉచిత శిక్షణ ఇవ్వడం చాలా గొప్ప విషయమని అన్నారు. విశ్రాంతి తీసుకునే సమయంలో సేవా కార్యక్రమాలు చేయడం చాలా అభినందనీ యమన్నారు. అలాగే కృషి ఉంటే ఎంతటి కష్టమైన సులువుగా మలుచుకోవచ్చని దృఢ సంకల్పంతో యువతులు మహిళలు 45 రోజులు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ పొంది రకరకాల డిజైన్లు తయారు చేయడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు.అలాగే శిక్షణ పొందిన యువతులు మహిళలు మాట్లాడుతూ.. ఇంటర్మీడియట్ డిగ్రీ చదివి ఇంటి వద్ద ఉంటున్న తమకు విశ్రాంత ఉపాధ్యాయులు రమేష్ హోప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. విశ్రాంత ఉపాధ్యాయులు రమేష్ కృషి వల్ల 45 రోజులు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తీసుకోవడం జరిగిందన్నారు.ఈ 45 రోజుల్లోనే ప్రతిరోజు శిక్షకురాలు సాత్విక చాలా మంచిగా శిక్షణ ఇవ్వడం జరిగిందని ప్రతి ఒక్కరం 45 రోజుల్లోనే రకరకాల డిజైన్లు తయారు చేయడం జరిగిందన్నారు.ఈ ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ఏర్పాటుచేసిన హోప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ నిర్వాహకురాలు హిమజతో పాటు విశ్రాంత ఉపాధ్యాయులు రమేష్ కు దాన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శిక్షకురాలు సాత్విక, రజిత,యువతులు మహిళలు తదితరులు ఉన్నారు.

## తొలిరోజు జోరుగా సర్పంచ్ వార్డ్ మెంబర్లకు నామినేషన్లు






- నామినేషన్లు వేసిన పలువురు ప్రముఖులు
- రెండు చోట్ల నామినేషన్లు దాఖలు చేసిన సీనియర్ రిపోర్టర్లు
- వివరాలు వెల్లడించిన ఎంపీడీవోలు విష్ణు,చందర్ నాయక్

**కోటగిరి,దీక్ష ప్రభ:** కోటగిరి,పోతంగల్ మండలాల్లో అన్ని గ్రామ పంచాయతీ ల్లో ఎన్నికల సందడి మొదలైంది. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా అధికారులు ఏర్పాటు చేసిన క్లస్టర్ జీపీ ల్లో నామినేషన్లు జోరుగా కొనసాగాయి. ఆయా గ్రామ పంచాయతీలో ఆశావాహులుగా ఉన్న సర్పంచ్ అభ్యర్థులు,వార్డు అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు సిద్ధమవుతుండగా గురువారం ముహూర్తం బాగుండడంతో మొదటి రోజు జోరుగా నామినేషన్లు దాఖలు అయ్యాయి.కోటగిరి,పోతంగల్ మండలాల్లో 36 గ్రామ పంచాయ తీల్లో పోటీలో ఉండే సర్పంచ్,వార్డ్ మెంబర్ అభ్యర్థులు వారికి కేటాయించిన క్లస్టర్లలో తమ మద్దతు దారులతో భారీ ర్యాలీలు నిర్వహించి నామినేషన్లను దాఖలు చేశారు. గురువారం తిథి బాగుండడంతో పోటీలో ఉండే ముఖ్యులు నామినేషన్లు దాఖలు చేశారు. కోటగిరి మండల కేంద్రంలో సర్పంచ్ అభ్యర్థిగా సీనియర్ జర్నలిస్టు తెల్ల రవి నామినేషన్ దాఖలు చేశారు. గతసారి సర్పంచ్ గా 50 లోపు ఓట్లతో ఓటమి పాలైన బర్ల మధు సైతం నామినేషన్ దాఖలు చేశారు. ఎత్తోండ గ్రామంలో మహిళా రిజర్వేషన్ రాగా సీనియర్ నాయకుడు సూర్యకాంత్ తన భార్యతో నామినేషన్ వేయించారు. పోతంగల్ మండలం బాకర్ ఫారం గ్రామంలో సీనియర్ జర్నలిస్ట్ కనుక మేడల వాసు సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. పోతంగల్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు కల్లూరి హనుమాన్లు తన భార్యతో సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయించారు. ఎక్లాస్పూర్ క్యాంపులో సీనియర్ నాయకుడు రంగబాబు తన భార్యతో నామినేషన్ వేయించారు.ఈ సందర్భంగా కోటగిరి,పోతంగల్ ఎంపీడీవో లు తెలిపిన సమాచారం మేరకు.. కోటగిరి,పోతంగల్ మండలాలలోనీ ఆయా క్లస్టర్లలో మొదటి రోజున 27 మంది సర్పంచ్లు గా,16 మంది వార్డ్ మెంబర్లు గా నామినేషన్లు వేశారు.కోటగిరి క్లస్టర్లో 7,ఎత్తొండ క్లస్టర్లో 3,కొత్తపల్లి క్లస్టర్లో 1,అడ్కాస్పల్లి క్లస్టర్లో 2,పోతంగల్ క్లస్టర్లో 1,కల్లూర్ క్లస్టర్లో 4 గురు,హంగర్గ ఫారం క్లస్టర్లో 1,కొల్లూర్ క్లస్టర్లో 7,దోమలెడ్గి క్లస్టర్లో 1 సర్పం చ్ అభ్యర్థులుగా నామినేషన్లు వేశారు.పోతంగల్ మండలంలోని కల్లూరు క్లాస్టర్లో మాత్రమే 2 వార్డ్ నెంబర్ ఆశావాహు లు వార్డ్ నెంబర్లు గా నామినేషన్ వేశారు .కోటగిరి మండలం లోని కోటగిరి క్లస్టర్లో 8,కొత్తపల్లి క్లాస్టర్లో 2,ఎత్తొండ క్లస్టర్లో 4 మొత్తం 14 వార్డులకు నామినే షన్లు వేసినట్లు అధికారులు తెలిపారు.




## నూతనఫ్యామిలీ డాబా ప్రారంభం

- వర్కర్లకు దుస్తులు పంపిణీ
- ఉన్నత చదువులు చదివి తాను కష్టపడుతూ ఉపాధి కల్పిస్తున్న
- మల్లికార్జున నాయుడు
- మాజీ టిడిపి ఇన్చార్జ్ తుమ్మడ పల్లి విక్టర్

**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** నందికొట్కూరు నియోజవర్గం జూపాడుబంగ్లా మండలంలోని తంగడంచ గ్రామంలో జాతీయ రహదారి 340 %జ% ప్రక్కన కొత్తగా ఏర్పాటుచేసిన ఫ్యామిలీ డాబాను వారి ఆహ్వానం మేరకు నందికొట్కూర్ టిడిపి మాజీ ఇంచార్జ్ తమ్మడపల్లె విక్టర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.వారు డాబాలో పనిచేసే వర్కర్లకు దుస్తులను పంపిణీ చేశారు.అనంతరం నందికొట్కూరు నియోజకవర్గం మాజీ టిడిపి ఇన్చార్జ్ తమ్మడపల్లె విక్టర్ మాట్లాడుతూ..యువకులు పరిశ్రమలు స్థాపించుకుంటూ తమ కాళ్లపై తమ నిలబడాలని అలాగే ఇంకొకరికి పని కల్పిస్తూ సమాజంలో స్ఫూర్తిదాయకంగా నిలవాలని కోరారు.నేటి యువతరం ప్రభుత్వ ఉద్యోగం కోసం వేచి చూడకుండా సొంతంగా వ్యాపారాలు మొదలుపెట్టి పదిమందికి ఉపాధి కల్పిస్తున్నారని ఇదేవిధంగా ఉన్నత చదువులు చదివిన మల్లికార్జున నాయుడుసొంత వ్యాపారం చేసుకుంటూ తనకాలపై నిలబడి మంచి భోజనాశాలను ఏర్పాటు చేసి పదిమందికి ఉపాధి కల్పించడం ఆనందగదాయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు దినేష్ కుమార్,రామయ్య,శ్రీనివాసులు, వాల్మీకి ప్రెసిడెంట్ గుర్రం బండి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మొదటి రోజు ప్రశాంతంగా ముగిసిన నామినేషన్ల పర్వం

**పటాన్‌చెరు,దీక్ష ప్రభ:** గ్రామ పంచాయతీ రెండవ సాధారణ ఎన్నికలు 2025 పర్వం ప్రారంభమైంది. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం ఎన్నికల కోసం నిర్వహించే నామినేషన్ల పర్వం మొదటి రోజు ప్రశాంతంగా ముగిసింది. మండలంలోని భానురు, క్యాసారం, నందిగామ గ్రామాలకు చెందిన పోటీదారులు ఎన్నికల అధికారులకు నామ పత్రాలు అందించారు.తమను బలపరిచే పార్టీ నాయకులు మద్దతుదారులతో కలిసి నామ పత్రాలను దాఖలు చేసేందుకు కేటాయించిన కేంద్రాలకు తరలివచ్చి నామినేషన్లు వేశారు.నామినేషన్ల ప్రక్రియ మండల ప్రత్యేక అధికారి ఐనీష్, జిల్లా సహాయ ఎన్నికల అధికారి,ఎంపిడిఓ యాదగిరి, ఎంపీఓ హరి శంకర్ గౌడ్ పర్యవేక్షణలో జరిగింది. భానురు రిటర్నింగ్ అధికారి డాక్టర్ యోగి బాబుకు సర్పంచ్ అభ్యర్థి 1, వార్డ్ మెంబర్ అభ్యర్థులు నలుగురు నామినేషన్లు దాఖలు చేశారు.క్యాసారం గ్రామానికి సంబంధించిన సర్పంచ్ నామినేషన్ అభ్యర్థులు 1, వార్డు నామినేషన్లు ముగ్గురు దాఖలు చేశారు. నందిగామ సర్పంచ్ నామినేషన్లు సర్పంచ్ అభ్యర్థులు 4, వార్డు మెంబర్లు నామినేషన్ల సంఖ్య 10 సమర్పించినట్టు తెలిపారు. మూడు గ్రామపంచాయతీలకు సంబంధించిన నామినేషన్లు మొత్తం సర్పంచ్ అభ్యర్థులు 6, వార్డు మెంబర్లు 17 నామమేషన్లు ఎన్నికల అధికారి స్వీకరించినట్టు తెలిపారు. ఎన్నికల బందోబస్తులో పటాన్‌చెరు డీఎస్పీ ప్రభాకర్,భానూరు సీఐ వినయ్ కృష్ణ, ఎస్సైలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



